క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

గుడ్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ రాజశేఖరరావు శుక్రవారం తెలిపారు. ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు.

పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించండి

కనిగిరి రూరల్: పారిశుద్ధ్య ఫిర్యాదులపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. 15వ వార్డులో శుక్రవారం పర్యటించారు. వైస్ చైర్మన్ ఆర్. మాణిక్యరావు, శానిటరీ కార్యదర్శి సులోచన పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగం


కామాక్షి అమ్మవారి పుష్పయాగం

కందుకూరు : అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో ఉన్న కామాక్షి సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో కామాక్షి అమ్మవారికి కార్తీకమాస పుష్పయాగం శుక్రవారం కన్నులపండుగగా సాగింది. మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేశారు.

నేటి నుంచి మహా కుంభాభిషేకం


ముస్తాబవుతున్న వాసవీమాత ఆలయం

పామూరు: మండల కేంద్రమైన పామూరులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా శనివారం నుంచి మూడు రోజులపాటు మహా కుంభాభిషేకం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ యేల్చూరి బాలకొండలరావు తెలిపారు. యాగశాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

మహిళా రైతులకు మేక పిల్లల పంపిణీ


మహిళా రైతులకు మేక పిల్లలను పంపిణీ చేస్తున్న ప్రసాద్‌బాబు

కందుకూరు రూరల్: కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద ఎస్సీ మహిళా రైతులకు శాస్త్రీయపరంగా మేకల పెంపకంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేవీకే హెడ్ జి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ మహిళా రైతులకు మేక పిల్లల పెంపకంపై శిక్షణ ఇచ్చి మూడు నెలల వయస్సు కలిగిన బెంగాల్ రకం మేక పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. సిబ్బంది విశాల్, అశ్విని, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప నగరోత్సవం


నగరోత్సవంలో ప్రత్యేక అలంకరణ

కందుకూరు: కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా కనిగిరి రోడ్డులోని అయ్యప్పస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు కన్నుల పండువగా సాగుతున్నాయి. శుక్రవారం స్వామివారి నగరోత్సవం జరిగింది. సభ్యులు కాటా చెంచురామయ్య, నల్లబోతుల మురళి, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి, ఇస్కాల వెంకట నరశింహం, మాదాల వెంకటేశ్వర్లు, అయ్యప్పస్వామి మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

బీసీ కులాల కార్తీక వన భోజనాలు రేపు


ప్రచార పత్రికను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

పామూరు: కనిగిరి వెంకటేశ్వర దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు చెనికల శ్రీనివాసులు, షేక్. సెంట్రింగ్‌చాంద్ బాషా, షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. పి.బాలసిద్దయ్య, రేగులగడ్డ నాగరాజు, మితికాల నారాయణ, జగదాబి సునీల్, బొప్పూరి రాజేష్, దేవండ్ల గురుస్వామి, కాలేషా పాల్గొన్నారు.

మేలు జరగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి


కనిగిరి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


పాలేటిపాడులో సంక్షేమ లబ్ధి డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ


అమ్మవారిపాలెంలో బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ కోరారు. స్థానిక 11వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్దన్ రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డిల అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 20 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్‌లు పులి శాంతితో కలిసి ఆవిష్కరించారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, రంగనాయకుల రెడ్డి, ఆర్. మాణిక్యరావు, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, జిలాని, జాని, సిరుప వెంకట గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు పసుపులేటి దీప, రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, పండ్ల ఖాదర్, శ్రీరాం సతీష్, దేవకి రాజేష్, మీరావలి, కంటు గురవయ్య, అరుణ శేఖర్, చెంచులు, కనమర్లపూడి లక్ష్మీ మోహన్, భారతి, దుర్గమ్మ, భాగ్యమ్మ, డాక్టర్ రసూల, బొట్టు శ్రీను, నాగూర్‌వలి, కృష్ణారెడ్డి, సందాని పాల్గొన్నారు.

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం, సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జనరంజక పాలన సాగిస్తున్నారని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. బొట్లగూడూరులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈవోపీఆర్డీ కేవీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, పోలినేని మహేష్, గుంజి రవీంద్ర, సుశీల, కె. రవికిరణ్‌శర్మ, ఖాదర్‌బాషా, పి.శ్రీను, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, జె.గోవిందయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: పేదల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తోందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమంతాపురం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి , కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, నోడల్ అధికారి ఈఓపీఆర్డీ షేక్ షరీఫ్, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతరెడ్డి, గ హసారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, బీసీ సెల్ నాయకులు కేతిబోయిన వెంకటకాశయ్య, కార్యదర్శి రమణయ్య, ఆంజనేయరెడ్డి, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

లింగసముద్రం: మొగిలిచర్ల సచివాలయం పరిధిలో డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. కన్వీనర్ పిచ్చపాటి తిరపతిరెడ్డి, ఎంపీడీఓ శేషుబాబు, జేసీఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్టారెడ్డి, వైస్ ఎంపీపీ యడవల్లి లత, సర్పంచ్ దామా సీతారామయ్య, మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, కొలికి కొండలరావు, కిలారి సురేంద్ర, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): బోయమడుగులలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈవోపీఆర్డీ కె.సుందర రామయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మేడబోయిన అటేలయ్య, గోగుల బాలయ్య, పీఎస్ తాళ్లూరి లావణ్యకుమార్ పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: సంక్షేమ పథకాల ప్రదర్శనా బోర్డును మండలంలోని జి.మేకపాడు సచివాలయం వద్ద సర్పంచ్ జి.బ్రహ్మయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు జి.చినవెంకట్రావు ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ బుసిరెడ్డి నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి ఇంటూరి మాధవరావు, జెడ్పీటీసీ ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసులు, సర్పంచ్‌లు కమ్మర బ్రహ్మయ్య, ఆవుల మాధవరావు, వరికూటి మహేంద్రరెడ్డి, జి.శివరాములు, బి.బ్రహ్మయ్య, చిన బ్రహ్మయ్య, కాలే మాలకొండయ్య, పి.వెంకటేశ్వర్లు, జి.గురవయ్య, టి.వెంకటేశ్వర్లు, నేలపాటి కొండయ్య, ఉత్పత్తి పుల్లయ్య, రామయ్య, కాలే కొండయ్య పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: నలదలపూరు సచివాలయంలో సర్పంచ్ దువ్వూరి కృపమ్మ ఆవిష్కరించారు. ఎంపీపీ మౌనిక, ఎంపీడీఓ రఫీక్ అహ్మద్, ఈఓఆర్డీ సుమంత్, ఇంటూరి హరిబాబు, ఉన్నం వెంకటేశ్వర్లు, దువ్వూరి ప్రసాద్ పాల్గొన్నారు.

గుడ్లూరు: అమ్మవారిపాలెం సచివాలయం వద్ద ఎంపీపీ పులి రమేష్, జెడ్పీటీసీ కె.బాపిరెడ్డి, ఎంపీడీఓ రాజశేఖరరావు ప్రదర్శన బోర్డు ఆవిష్కరించారు. ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ క్రిష్ణయాదవ్, జేసీఎస్ కన్వీనర్ కిషోర్, బిల్లా రమణయ్య, నాయకులు సుధాకర్‌రెడ్డి, హనుమారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఇబ్రాయిల్ పాల్గొన్నారు.

వెలిగండ్ల: గన్నవరం సచివాలయం పరిధిలో సర్పంచ్ మల్లెబోయిన నారాయణమ్మ పార్టీ జెండా ఎగురవేశారు. సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, వై. నాగూర్ యాదవ్, టి. దేవసహాయం, డి. చెన్నకేశం, టి. నాని, యెలికె నారాయణ, మేడం ఆదిరెడ్డి, మల్లెబోయిన తిరపతయ్య, కె. వెంకట్రామయ్య, బొబ్బా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లి: ఏపీ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని సర్పంచ్ షేక్ నజీర్ అన్నారు. శుక్రవారం గుదేవారిపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. రేగుల బాలయ్య, నాగేశ్వరరావు, సోమయ్య పాల్గొన్నారు.

కందుకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలో పేదరికం తగ్గిందని, జేసీఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్ అన్నారు. శుక్రవారం జనార్దనకాలనీ సచివాలయం వద్ద జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో మాట్లాడారు. ఇటీవల నీతి అయోగ్ ఇచ్చిన నివేదిక ప్రకారం 2015–18 మధ్య రాష్ట్రంలో పేదరికం 16.04 శాతం ఉంటే 2019–21 మధ్య 6.06 శాతానికి చేరిందన్నారు. మున్సిల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, మస్తాన్‌వలి, నగళ్ల నారయ్య, కన్వీనర్ ఎలికా పద్మభూషణ్, జాజుల కోటేశ్వరరావు, గణేశం గంగిరెడ్డి, షేక్ బికారి, రహీం, తల్లపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి, దేవిశెట్టి రాజేష్, జిల్లెళ్లమూడి కోటేశ్వరరావు, కందుకూరి శ్రీనివాసదీక్షితులు, బిరుదుల సంధ్యారాణి, కామాక్షినాయుడు, పువ్వాడి కోటయ్య, పోటు శ్రీను, ముచ్చు కోటిలింగం, దాసరి బాలాజీ, అవ్వారు ప్రసాద్, బాలకృష్ణ, షేక్ అన్వర్‌బాష, జాన్‌బాషా, షీమా జరీనా, జాహిదా, జాస్మిన్, శ్రీదేవి, అభిషేక్, జవహర్, అయూబ్‌ఖాన్ పఠాన్, మల్లిబోయిన శివకృష్ణయాదవ్, అడ్మిన్ సెక్రటరీ రాంబాబు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని బింగినపల్లి గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు రూ.18.83 కోట్ల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. బొమ్మల సెంటర్‌కు ఊరేగింపుగా వెళ్లి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు పిల్లి కళ్యాణ్, కోమట్ల సుధాకరరెడ్డి, పార్టీ నాయకుడు యానాది, ఏపీఓ సుధాకర్ పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని అనకర్లపూడి గ్రామ సచివాలయ పరిధిలో సంక్షేమాభివృద్ధికి రూ.16 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు ఎంపీడీఓ రమణమూర్తి వెల్లడించారు.వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పథకాల లబ్ధి పట్టికను ఆవిష్కరించారు. తహసీల్దార్ సింగరావు, వైస్ ఎంపీపీ వేముల వెంకట ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని అనంతవరం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పనుల రూపంలో రూ.19 కోట్ల లబ్ధి కలిగిందని అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, సర్పంచి ఉప్పలపాటి శివరామరాజురాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, గ్రామ కన్వీనర్ ఉప్పలపాటి సుబ్బరాజు, ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, శారీమందిర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండలంలోని పాలేటిపాడు సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ.17.39 కోట్లు ఖర్చు చేసినట్లు ఎంపీపీ బెల్లం నిర్మల తెలిపారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బత్తిన మనోహర్, నోడల్ అధికారి ఎం.అంజలీదేవి, ఉప సర్పంచి కోనూరి లక్ష్మణరావు, సచివాలయ కార్యదర్శి రజని పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని కోటపాడు సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ,17.40 కోట్లు వెచ్చించిందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, నాలి బ్రహ్మయ్య, నారపురెడ్డి మహేష్, వై.వెంకటేశ్వర్లు, రవి, నవులూరి మధు పాల్గొన్నారు.


హనుమంతాపురంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి


బొట్లగూడూరులో పథకాల లబ్ధి బోర్డ్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, పార్టీ అధ్యక్షుడు


మొగిలిచర్లలో బుక్‌లెట్‌లు అందిస్తున్న నాయకులు


బోయమడుగులలో బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు


బింగినపల్లిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న వైస్ ఎంపీపీ సామంతుల


కోటపాడులో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు


కొండపి : అనకర్లపూడిలో సంక్షేమ పథకాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అధికారులు


అనంతవరం సచివాలయంలో మాట్లాడుతున్న సర్పంచ్ శివరామరాజు


కందరుకూరు: పథకాల గురించి వివరిస్తున్న నాయకులు


గుదేవారిపాలెంలో బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


నలదలపూరులో పుస్తకాలు పంపిణీ చేస్తున్న నేతలు


జి.మేకపాడులో బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


పార్టీ జెండాను ఎగురవేస్తున్న సర్పంచ్ మల్లెబోయిన నారాయణమ్మ

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ


పూజలు చేస్తున్నా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


పూజలు చేస్తున్న పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి

హనుమంతునిపాడు: హాజీపురం పంచాయతీ హాజీపురం అడ్డ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ప్రారంభించారు. అభయాంజనేయ స్వామికి కొబ్బర కాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ నిర్వాహకులు కీచరి వెంకటసుబ్బారెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గాయం బలరామిరెడ్డి, గాయం ఈశ్వరమ్మ, గ్రామ సర్పంచ్ యర్రం రెడ్డి రామ సుబ్బులు, ఏరువ వెంకటరెడ్డి, భవనం క్రిష్టారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, మద్ది తిరుపతయ్య. చిట్యాల నాగార్జున్ రెడ్డి, యక్కంటి వరలక్ష్మి, గాయం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పీడీసీసీ బ్యాంక్ చైర్మన్..

హాజీపురం అడ్డరోడ్డులో నిర్వహించిన అభయాంజనేయ నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో జిల్లా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్ని) పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎస్. నరసారెడ్డి, క్రిష్టారెడ్డి తదితరులున్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

హనుమంతునిపాడు: గ్రామ స్వరాజ్యంతో అభివృద్ధి సాధ్యమన్న మహాత్మ గాంధీ కలలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సాకారం చేశారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం కిష్టంపల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా దళారీ వ్యవస్థకు చెక్ పెట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్ జగన్ మహన్‌రెడ్డినే సీఎంగా చేసుకోవాలన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఉడుముల వెంకటయ్య, ఉడుముల లక్ష్మమ్మ, వెంకటేశ్వరరెడ్డి, కస్తాల బాలాజీ, గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, ఏరువ వెంకటరెడ్డి ఉన్నారు.

25.6 మి. మీటర్ల వర్షపాతం

సింగరాయకొండ: మండలంలో శుక్రవారం 25.6 మి.మీ వర్షాపాతం నమోదయింది. ఈ వర్షం వరికి ఎంతో మేలని రైతులు నాట్లు వేసుకోవటానికి అనుకూలమని వ్యవసాయాధికారి సుధాకర్ తెలిపారు.

కొండపి (సింగరాయకొండ): కొండపి మండలంలో శుక్రవారం 14.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మండలంలో 39.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని ఏఓ విజయకుమార్ తెలిపారు.

అయ్యప్ప ఆలయానికి రూ.1.51 లక్షల విరాళం


నగదు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

సీఎస్‌పురం (పామూరు): పామూరులోని అయ్యప్ప ఆలయంలో స్వామివారి మూల విగ్రహమూర్తికి బంగారు తొడుగుకోసం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకులు కదిరి బాబూరావు రూ.1.51 లక్షల విరాళం ప్రకటించారు. శుక్రవారం శీలంవారిపల్లెలోని నివాసంలో దాత కదిరి బాబూరావు, కనిగిరి ఏయంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌తో కలిసి రూ. 1,51,116 అయ్యప్ప ఆలయ చైర్మన్ గుత్తి వెంకటరాజాకు అందజేశారు. కావేటి సుబ్బయ్య, తుమ్మా ఆంజనేయరెడ్డి, మిరియం సుబ్బరాయుడు, యర్రసింగు రాయుడు, రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి


పుస్తకాలు పరిశీలిస్తున్న కాంప్లెక్స్ చైర్మన్

హనుమంతునిపాడు: నూతన విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు ఆంగ్లంలో నూతన బోధన పద్ధతులు ఉపయోగించి నాణ్యమైన విద్యా బోధన అందించాలని కాంప్లెక్స్ చైర్మన్ జీవీ సురేష్ బాబు అన్నారు. శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలో రణీదుపురం ప్రాథమిక పాఠశాలను, కొండారెడ్డిపల్లిలో జేఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, డైరీలు, మధ్యాహ్న భోజన నిర్వహణ రికార్డులు, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్ రికార్డులు పరిశీలించారు. వర్క్ బుక్స్, నోట్ బుక్స్, డైరీలు పూర్తిగా విద్యార్థుల చేత రాయించాలన్నారు. విద్యార్థులకు ప్రతి సబ్జెక్ట్‌లో చదవడం రాయడం బాగా నేర్పించాలన్నారు. జగనన్న గోరు ముద్దలో భాగంగా మధ్యాహ్న భోజనంలో మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. హెచ్ఎంలు జిలాని, ఆర్. ఉషాలక్ష్మి ఉన్నారు.

సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన నేతలు


సీఎం వైఎస్ జగన్‌తో వరికూటి, హరిబాబు, శ్రీహరిరెడ్డి

టంగుటూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని శుక్రవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, సింగరాయకొండ మండల నాయకుడు గుండపరెడ్డి శ్రీహరిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

తాగునీటి కొరత లేకుండా చర్యలు

జరుగుమల్లి: గ్రామాల్లో పీడబ్ల్యుఎస్ పథకం ద్వారా రోజూ ప్రజలకు సరిపడా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ కార్యదర్శులను ఎంపీడీఓ కె.జలజాక్షి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తాగునీటి సరఫరాపై సచివాలయ కార్యదర్శులతో సమీక్షించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ ద్వారా తాగునీటి సరఫరా పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ట్యాప్ కనెక్షన్ లేని వారికి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇవ్వాలని ఎంపీడీ స్పష్టం చేశారు. కుళాయిల ద్వారా అందరికీ నీరు సరఫరా అయ్యేలా చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పి.రమేష్ బాబు సూచించారు. ఫీల్డ్ టెస్టు కిట్‌తో తాగునీటి నాణ్యతను పరీక్షించాలన్నారు. సమావేశంలో మండలంలోని 20 గ్రామ సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రమేష్

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: పట్టణంలోని పాతూరు ఓల్డ్ టౌన్ బాప్టిస్ట్ చర్చిలో శుక్రవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది సీహెచ్ సాల్మన్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. క్రైస్తవ సోదరులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. సీహెచ్ శేఖర్, కిషోర్, రవి, రమేష్, సంపత్, సరత్, మోషే, బన్ని, వి. శరత్ కుమార్, వి. ప్రవీణ్, బాలజీ, ఆదినారాయణ రెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.